**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 4 ఏప్రిల్, 2020.

## మంచి కమ్యూనిస్టు చింతపల్లి లక్ష్మారాయుడు గారికి అరుణాంజలి

గొప్ప దేశభక్తుడు, మంచి కమ్యూనిస్టు అయిన చింతపల్లి లక్ష్మారాయుడుగారు ఈరోజు ఉదయం 9గం॥ల ప్రాంతంలో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో మరణించారు. కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్దవరం గ్రామస్థుడైన లక్ష్మారాయుడుగారు జాతీయోద్యమ రోజుల్లోనే అభ్యుదయ భావాలవైపు ఆకర్శించబడ్డారు. సోదరుడు చింతపల్లి పాపారాయుడుని నాడు పోలీసులు కాల్చి చంపారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన లక్ష్మారాయుడు గారు విలువలతో కూడిన జీవితాన్ని గడిపారు. రైతులు ఇతర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం వెన్నంటి ఉండేవాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్ర ప్రాంతంలో సంఘీభావ ఉద్యమంలో నేలకొరిగిన తొలి అమర వీరుడు చింతపాల్లి పాపారావు. తన సోదరుడు కామ్రేడ్ చింతపల్లి పాపారావు గారి స్ఫూర్తితో లక్ష్మారాయుడు గారు విద్యార్థి దశలోనే ఎర్ర జెండా చేత బూనారు. ధనిక రైతు కుటుంబంలో పుట్టినా అనునిత్యం పేదల పక్షాన నిలిచారు. బుద్ధవరం గ్రామ పంచాయతీలో అత్యధిక మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించటంలో ఆయన పాత్ర కీలకం. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు గార్ల స్ఫూర్తితో కమ్యూనిస్టు కృషి చేస్తూ వచ్చారు. ఇటీవల కాలంలో వయస్సు మళ్ళిన (91) నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉంటూ వస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు నాగభూషణరావు 1970 దశకం తొలినాళ్ళలో విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ప్రారంభదినాల్లో పనిచేశారు. పాపారావు రెండవ కుమారుడు. ఈయన పార్టీకి ఎప్పుడు చేయూత సహకారాల్ని అందిస్తూ హైదరాబాద్‌లో ఉ ంటున్నారు. కుటుంబ సభ్యులకు, బందు మిత్రులకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రగాడ సంతాపాన్ని తెలియజేస్తున్నది. అంత్య క్రియలు హైదరాబాద్‌లోనే జరుగుతున్నందున పాల్గొనేందుకు అవకాశం లేని ఈ తరుణంలో వారి ఆశయానికి పునరంకితమవుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ వీరి మరణంపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

(జె. ప్రభాకర్)
ఆఫీసు కార్యదర్శి